# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :73 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శనివారం 17-05-2025 | పేజీలు:4 వెల: 2.00


## మెట్రో చార్జీలు 20% పెంపు..

హైదరాబాద్ : ప్రయాణికులపై మెట్రో చార్జీల భారం పడనున్నది. ఈ మేరకు హైదరాబాద్‌లో మెట్రో చార్జీలను పెంచుతూ ఎల్అండ్‌టీ సంస్థ నిర్ణయం తీసుకున్నది. ఈ నెల 17 నుంచి కొత్త చార్జీలు అమలులోకి రానున్నాయి. కనిష్ఠంగా రూ.2 నుంచి గరిష్ఠంగా రూ.15 వరకు పెరగనున్నాయి. గతంలో కనీస టికెట్ ధర రూ.10 ఉంటే ఇప్పుడు రూ.12, గరిష్ఠంగా రూ.60 ఉన్న టికెట్ రూ.75 కానున్నది. ప్రతి టికెట్‌పై 20 శాతం మేర అదనంగా పెరగనున్నాయి.మొదటి నుంచి చెప్తున్నట్టుగానే కాంగ్రెస్ అధికారంలోకి రావడంతోనే మెట్రో చార్జీల పెంపు ప్రతిపాదనలు తెరమీదకు వచ్చింది. ఎల్అండ్‌టీ సంస్థ మాత్రం ఫేర్ ఫిక్సేషన్ కమిటీ ప్రతిపాదనలకు అనుగుణంగా ధరలు పెంచుతున్నట్టుగా పేర్కొన్నది. మెట్రో చార్జీల పెంపుపై ప్రయాణికులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మౌలిక వసతులు, మెరుగైన రవాణా సౌకర్యాలను ముందుగా కల్పించాలని, ఆ తర్వాతే ధరలు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

## మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్: మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. డబ్బులు తీసుకోకుండా మంత్రులు ఏ పనిచేయరూ అంటూ ఆమె చేసిన బహిరంగ వ్యాఖ్యలు వివాదంగా మారాయి. వరంగల్‌లోని కృష్ణ కాలనీ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో రూ.5 కోట్ల సీఎస్ఆర్ నిధులతో అరబిందో ఫార్మా ఫౌండేషన్ నిర్మించిన నూతన భవనం శంకుస్థాపన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.'నా దగ్గరకు కొన్ని కంపెనీల ఫైల్స్ వస్తుంటాయి. మామూలుగా మంత్రులు డబ్బులు తీసుకుని ఫైల్స్ క్లియర్ చేస్తుంటారు. నేను అలా చేయను.. సమాజ సేవే చేయమంటాను. నాకు నయా పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పా. స్కూల్ డెవలప్‌మెంట్ చేయమని కోరా' అని వ్యాఖ్యానించారు. అయితే, మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీశాయి.

### నేను చేసిన వ్యాఖ్యల్ని వక్రీకరిస్తూ..

అయితే, తాను చేసిన వ్యాఖ్యలపై వివాదం కావడంతో మంత్రి కొండా సురేఖ స్పందించారు. 'నేను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నాను. నేను వరంగల్‌లో చేసిన వ్యాఖ్యలు అక్షర సత్యం. ప్రతి ఫైలుకు డబ్బులు తీసుకున్నారో లేదో గత ప్రభుత్వంలోని మంత్రులకు తెలుసు. నా వ్యాఖ్యలను కొందరు వక్రీకరిస్తున్నారు. నేను మాట్లాడిన దాంట్లో ముందు వెనక కట్ చేసి చిన్న క్లిప్‌లను కావాలని ట్రోల్ చేస్తున్నారు. మా కేబినెట్ మంత్రుల మధ్య గొడవలు పెట్టాలని కొందరు కుట్ర చేస్తున్నారు. పని చేస్తున్న మంత్రులపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోం. గవర్నమెంట్ స్కూల్లో చదువుకొని ఒక్కో మెట్టు ఎక్కి మంత్రినయ్యాను నాపై తప్పుడు ప్రచారాలు చేసే ఏ ఒక్కరిని వదిలిపెట్టను. గత ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ నేతలు చర్చకు సిద్ధమా? ఎక్కడికి వస్తారో రండి' అంటూ సవాల్ విసిరారు.

## మళ్లీ కోరలు చాస్తున్న కరోనా మహమ్మారి.. ఆ దేశాల్లో హై అలర్ట్

న్యూఢిల్లీ, ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి ఇప్పుడు మళ్లీ కోరలు చాస్తోంది. ఆసియాలోని రెండు దేశాల్లో భారీగా కొవిడ్ కొత్త కేసులు నమోదవుతున్నాయి. దీంతో ఆయా దేశాల్లో ఆరోగ్య శాఖ అధికారులు హై అలర్ట్ అయ్యారు.ఆసియా దేశాల్లో కరోనా కేసుల్లో భారీ పెరుగుదల నమోదైనట్లు అక్కడి అధికారులు తెలిపారు. ముఖ్యంగా అధిక జనసాంద్రత కలిగిన హాంకాంగ్ , సింగపూర్ దేశాల్లో కేసులు గణనీయంగా పెరుగుతున్నట్లు వెల్లడించారు. హాంకాంగ్‌లో వైరస్ వ్యాప్తి అధికంగా ఉందని స్థానిక అధికారి ఒకరు హెచ్చరించారు. ఇటీవల శాంపిల్స్‌లో అనేకం పాజిటివ్‌గా తేలాయని తెలిపారు. ఈ ఏడాది ఈ స్థాయిలో కరోనా పాజిటివ్‌గా తేలడం ఇదే తొలిసారని అన్నారు. మే 3తో ముగిసిన వారంలో 31 కొవిడ్ మరణాలు నమోదైనట్లు చెప్పారు. ఈ ఏడాది ఇదే గరిష్ఠ సంఖ్య అని కూడా తెలిపారు. రెండేళ్ల నాటి కొవిడ్ ఇన్ఫెక్షన్ దశతో పోలిస్తే కేసుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ పరీక్షల్లో వైరల్ లోడ్ పెరుగుతున్నట్టు అధికారులు గుర్తించారు.అటు సింగపూర్ కూడా కొవిడ్ కేసుల పెరుగుదలతో అలర్ట్ అయింది. దాదాపు ఏడాది తర్వాత ఈ నెలలో కొవిడ్ కేసుల సంఖ్యపై సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ.. నివేదికను విడుదల చేసింది. మే 3వ తేదీ నాటికి అంచనా వేసిన కేసుల సంఖ్య కంటే 28 శాతం పెరిగి పాజిటివ్ కేసుల సంఖ్య 14,200కు చేరుకున్నట్లు తెలుస్తోంది.



నిత్యం ఆస్పత్రిలో చేరే వారి సంఖ్య కూడా దాదాపు 30 శాతం పెరిగినట్లు సమాచారం. థాయ్‌లాండ్, చైనా దేశాల్లోనూ కొవిడ్ కేసులు పెద్ద సంఖ్యలో నమోదవుతున్నట్లు తెలుస్తోంది.జనాభాలో తగ్గుతున్న ఇమ్యూనిటీ కారణంగా కేసుల సంఖ్య పెరుగుతూ ఉండొచ్చని ఆరోగ్య శాఖ అధికారులు భావిస్తున్నారు. కేసుల పెరుగుదలతో ఆయా దేశాల అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రద్దీ ప్రాంతాలకు దూరంగా ఉండాలని, మాస్కులు ధరించాలని, సామాజిక దూరం పాటించాలని సూచించారు.

## ఆపరేషన్ సిందూర్.. పార్లమెంటు ప్రత్యేక సమావేశానికి కేంద్రం నో..

దిల్లీ: పహల్గాం దాడి అనంతరం నెలకొన్న భారత్‌-పాక్ ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ పై చర్చించేందుకు పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే, ఇందుకు కేంద్రం నిరాసక్తత కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్రం సుముఖంగా లేదని సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఏడాది జులైలో జరిగే వర్షాకాల సమావేశాల్లోనే ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రశ్నలకు కేంద్రం సమాధానం చెప్పనుంది.పహల్గాం దాడి అనంతరం జరిగిన పరిణామాలు, కలసికట్టుగా తీసుకున్న నిర్ణయాలను చర్చించేందుకు పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ ఇటీవల ప్రధాని మోదీకి లేఖ రాశారు. "ఐక్యత, సంఘీభావం అవసరమైన ఈ తరుణంలో, వీలైనంత త్వరగా ఉభయ సభల్లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేయడం ముఖ్యమని విపక్షం భావిస్తోంది" అని రాహుల్ పేర్కొన్నారు. వీరితో పాటు మరికొందరు విపక్ష ఎంపీలు సైతం ఇదే డిమాండ్ వినిపించారు.అయితే, విపక్షాల డిమాండ్‌ను భాజపా నేతలు తోసిపుచ్చారు. ప్రస్తుతం ఆపరేషన్ సిందూర్



తాత్కాలికంగానే నిలిచిందని, ఈ సమయంలో అనవసర చర్చలకు తావివ్వొద్దని ప్రతిపక్షాలను దుయ్యబట్టారు. ఆపరేషన్ సిందూర్ ముగిసిన తర్వాత ప్రత్యేక సమావేశం డిమాండ్‌ను లేవనెత్తాలని సూచించారు. ఈ క్రమంలోనే కేంద్రం కూడా దీనిపై సుముఖంగా లేనట్లు తాజాగా వార్తలు వినిపిస్తున్నాయి. జులైలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి.

## భుజ్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌ను సందర్శించిన రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ, ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయం నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇవాళ గుజరాత్ పర్యటనకు వెళ్లారు. అక్కడ భుజ్‌లోని భారత వైమానిక దళం స్టేషన్ ను సందర్శించారు. అక్కడ ఎయిర్ వారియర్స్ తో రాజ్‌నాథ్ సమావేశం కానున్నారు. ఇక ఈ పర్యటనలో రాజ్‌నాథ్‌తోపాటు ఎయిర్ ఫోర్స్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ కూడా ఉన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భుజ్ స్టేషన్‌ను లక్ష్యంగా చేసుకున్న పాక్ క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసేందుకు యత్నించిన విషయం తెలిసిందే. ఆ దాడులను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పి కొట్టింది.మరోవైపు రాజ్‌నాథ్ సింగ్ గురువారం జమ్ము కశ్మీర్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. అక్కడ బలగాలతో ముచ్చటించారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంపై సైన్యాన్ని ప్రశంసించారు. సైనిక ఉన్నతాధికారులను కలిసి సరిహద్దు వద్ద ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు. భారత్ సైన్యం కూల్చివేసిన పాక్ డ్రోన్లు, క్షిపణుల శకలాలను జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాలతో కలిసి పరిశీలించారు.

## బిజెపి అన్ని విధాలుగా బలంగా ఉంది



న్యూఢిల్లీ,మే16: భారతీయ జనతాపార్టీ అన్ని విధాలుగా బలంగా ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం కొనియాడారు. అదే సమయంలో విపక్ష ఇండియా బ్లాక్ భవిష్యత్తుపై అనుమానం వ్యక్తంచేశారు. కూటమిలో అనిశ్చితి నెలకొన్న విషయం వాస్తవమేనని అంగీకరించారు. అయితే ఇండియా బ్లాక్ బలంగా ఉంటేనే బిజెపికి చెక్ పెట్టడం సాధ్యమని అన్నారు. ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో చిదంబరం మాట్లాడుతూ.. ఇండియా బ్లాక్ చెక్కుచెదరకుండా ఉంటే చాలా సంతోషం. కానీ అది బలహీనంగా కనిపిస్తోంది. కానీ అది పుంజుకోవడానికి సమయం ఉంది. అదే భాజపా విషయానికొస్తే.. వ్యవస్థీకృతంగా బలంగా ఉందన్నారు. కాంగ్రెస్ కూటమి బలంగా ఉండాల్సిందేనంటూ..అందులోని పార్టీలో మరింత పారదర్శకంగా నిలబడాల్సి ఉందన్నారు. నా అనుభవం, చరిత్ర చూస్తే.. ప్రతి విభాగంలోనూ పటిష్టంగా ఉన్న భాజపా లాంటి పార్టీ మరొకటి లేదు. ప్రతి వ్యవస్థను నియంత్రించగల, స్వాధీనం చేసుకోగల శక్తి కలిగిఉంది. అలాగే దానిని సవాలు చేయాలంటే.. విపక్ష కూటమి అన్ని విభాగాలను మెరుగుపరచుకోవాలి. ఈ పరిస్థితుల్లో 2029 ఎన్నికలు అత్యంత కీలకమని చిదంబరం అభిప్రాయపడ్డారు. దీనిపై భాజపా స్పందించింది. వరుస ఓటములు కాంగ్రెస్‌ను బాధించాయని ఆ పార్టీ నేత అమిత్ మాలవీయ ఎద్దేవా చేశారు. చిదంబరం అంచనా ప్రకారం.. విపక్ష కూటమిలో అనిశ్చితి ఉంది. భాజపా బలమైన పార్టీ. కాంగ్రెస్‌కు భవిష్యత్తు లేదని రాహుల్ గాంధీ అత్యంత సన్నిహితులకు కూడా తెలుసని మరో నేత ప్రదీప్ బండారీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కాంగ్రెస్ ఎప్పటికీ ఇక కోలుకోలేదన్నారు. అది నిఅబడడం అన్నది కల్ల అన్నారు.

## ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ బడ్జెట్ భారీగా పెంపు..

న్యూఢిల్లీ,ఆపరేషన్ సిందూర్ తర్వాత కేంద్ర ప్రభుత్వం రక్షణ వ్యవస్థపై ఫోకస్ పెట్టినట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో సైన్యానికి మరింత ప్రోత్సాహం అందించాలని కేంద్రం యోచిస్తోంది.దాయాది దేశంతో పాటు చైనాతో ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో రూ.50, 000 కోట్ల ప్రోత్సాహం అందించాలని మోడీ సర్కార్ భావిస్తున్నట్లు వర్గాలు పేర్కొన్నాయి. ఇజ్రాయెల్‌లో ఐరన్ డోమ్ ఎలాగైతే శత్రు క్షిపణులను ఎదుర్కొందో.. అలాగే ఆకాశ్ క్షిపణి రక్షణ వ్యవస్థతో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ క్షిపణులను తిప్పికొట్టారు. ఈ నేపథ్యంలో సప్లిమెంటరీ బడ్జెట్ ద్వారా రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని భావిస్తోంది.ఈ ఏడాది రక్షణశాఖ కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లు కేటాయించారు. తాజాగా పెంపునకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి. దీంతో డిఫెన్స్‌కు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు దాటుతాయని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. రూ.50 వేల కోట్ల సప్లిమెంటరీ బడ్జెట్‌తో పరిశోధన, ఆయుధాలు, అవసరమైన పరికరాల కొనుగోలుకు ఉపయోగించే అవకాశాలున్నాయి.ఏప్రిల్ 22 పహల్గామ్ ఉగ్ర దాడిలో 26 మంది హిందువులు



చనిపోయారు. మతం పేరుతో మారణహోమం సృష్టించారు. దీంతో పాకిస్థాన్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ సందర్భంగా పాకిస్థాన్ క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించింది. వీటిని భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. ఈ నేపథ్యంలోనే రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కేంద్రం రంగం సిద్ధం చేస్తోంది.

## సురేఖ వ్యాఖ్యల ఎఫెక్ట్.. రేవంత్ కమీషన్ల సంగతేంటి?'

హైదరాబాద్: తెలంగాణలో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. మంత్రులు కమీషన్లు తీసుకోకుండా సంతకాలు చేయరు అని మాట్లాడటం ఆసక్తికరంగా మారింది. దీంతో, ఆమె వ్యాఖ్యలపై తాజాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ.. ఏయే మంత్రి ఎంత కమీషన్లు తీసుకున్నారో దర్యాప్తు చేపట్టాలని రేవంత్ సర్కార్‌ను డిమాండ్ చేశారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. కొండా సురేఖ మంత్రులు కమిషన్లు తీసుకోవడం కామన్ అనడం బాధాకరం. అంటే రాష్ట్రంలో మంత్రులు కమీషన్లు తీసుకుంటున్నారని ఒప్పుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డిని ఇదే డిమాండ్ చేస్తున్నాం. ఏయే శాఖ మంత్రి ఎంత తీసుకున్నారో దర్యాప్తునకు ఆదేశించాలి. మంత్రులు తీసుకున్న కమీషన్లు బయట పెట్టాలి అని వ్యాఖ్యలు చేశారు.

### రాజకీయాలకు అతీతంగా తిరంగా యాత్ర..

ఇదే సమయంలో తిరంగా యాత్రపై మాట్లాడుతూ.. పహల్గాం ఘటనలో 26 మందిని ఉగ్రమూకలు హతమార్చారు. మానవత్వం లేకుండా పిల్లల ముందు తండ్రిని, భార్య ముందు భర్తను పేర్లు అడిగి హతమార్చారు. మానవ సమాజానికే సవాల్ గా మారిన ఈ ఘటనను కేంద్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. పాకిస్తాన్‌లో 9 ఉగ్రవాద స్థావరాలను పేల్చివేశాం. ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేయడం జరిగింది. ఉగ్రవాద చర్యలతో మనదేశం బలవుతూనే ఉంది. జమ్ముకశ్మీర్‌లోనే 46 వేల మందిని ఉగ్రమూకలు బలితీసుకున్నాయి. మన సైనికులు నూతన చరిత్రను ప్రారంభించారు.గతంలో ఉగ్రమూకలు దాడి చేసినప్పుడు.. మరణించినవారి ఫోటో దగ్గర గులాబీ పువ్వు పెట్టడం వరకే



పరిమితం అయ్యే వాళ్ళం. 2009లో 40 మందిని ఊచకోత కోశారు. భారత్‌పై దాడి చేస్తే ప్రతీకారం ఎలా ఉంటుందో చూపించాం. ఉగ్రవాదుల శిక్షణ కార్యక్రమాలు, ఉగ్రవాదుల నివాసాలను ధ్వంసం చేశాం. కరడుకట్టిన ఉగ్రవాదులను అంతం చేశాం. పాకిస్తాన్ పిల్ల చేష్టలతో దాడికి ఒడిగట్టింది.. భారత సైన్యం తిప్పికొట్టింది. ఆపరేషన్ సిందూర్ ఆగలేదు.. ఇంకా కొనసాగుతోంది. రక్షణ రంగంలో ప్రతి సైనికుడు రాణించారు. S-400, బ్రహ్మోస్త్రం పనితీరు దేశ ప్రజలు గమనించారు. భారత ఆర్మీకి అన్ని రకాలుగా సమకూర్చడం జరిగింది.ఆర్మీకి అవసరమైన వాటిలో 35 శాతం మనమే సమకూర్చుకున్నాం. మిథానీ, DRDAలో వసతులు మెరుగు పరుస్తున్నాం. ఆర్డినెన్సు ఫ్యాక్టరీలను మరింత సంసిద్ధం చేసుకున్నాం. పాకిస్తాన్‌ను ప్రపంచం ముందు దోషిగా నిలబెడతాం.

## చరిత్రలో తొలిసారి.. తాలిబన్ మంత్రితో జైశంకర్ చర్చలు



దిల్లీ: భారత్‌-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అఫ్గానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వంలో తాత్కాలిక విదేశాంగ మంత్రిగా ఉన్న ఆమిర్‌ఖాన్ ముత్తాఖీతో.. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఫోన్‌లో మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడిని తాలిబన్లు ఖండించడాన్ని జైశంకర్ స్వాగతించారు. ఈవిషయాన్ని కేంద్రమంత్రి 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తాలిబన్ ప్రభుత్వంతో న్యూదిల్లీ మంత్రిత్వ స్థాయి చర్చలు జరపడం ఇదే తొలిసారి కావడం గమనార్హం."అఫ్గాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి ఆమిర్ ఖాన్‌తో మంచి సంభాషణ జరిగింది. పహల్గాం ఉగ్రదాడిని ఆయన ఖండించడం హర్షణీయం. భారత్‌-అఫ్గానిస్థాన్ మధ్య విభేదాలు సృష్టించేందుకు ఇటీవల అవాస్తవ, నిరాధార ప్రచారం జరిగింది. దాన్ని ఆయన తోసిపుచ్చడాన్ని స్వాగతిస్తున్నా. అఫ్గాన్ ప్రజలతో మా స్నేహబంధాన్ని కొనసాగిస్తాం. వారి అభివృద్ధికి నిరంతర మద్దతు అందిస్తాం. ఇరు దేశాల మధ్య పరస్పర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశంపై మేం చర్చలు జరిపాం" అని జైశంకర్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తాలిబన్ ప్రభుత్వం ఖండించిన సంగతి తెలిసిందే. అయితే, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాక్ సంచలన ఆరోపణలు చేసింది. భారత్ ప్రయోగించిన ఓ క్షిపణి అఫ్గాన్ భూభాగంలో పడినట్లు తప్పుడు ప్రచారం చేసింది. దీన్ని కాబూల్ ఖండించింది. తమకు ఎలాంటి హాని జరగలేదని, అదంతా అవాస్తవమేనని తాలిబన్ రక్షణశాఖ ప్రతినిధి వెల్లడించారు. అటు న్యూదిల్లీ కూడా పాక్ ప్రచారాన్ని తిప్పికొట్టింది.2021 ఆగస్టులో అఫ్గాన్‌లో తాలిబన్ పాలన ఏర్పడిన సంగతి తెలిసిందే. ఆ ప్రభుత్వాన్ని భారత్ అధికారికంగా గుర్తించనప్పటికీ దౌత్య సంబంధాలు మాత్రం కొనసాగిస్తోంది. ఈ ఏడాది జనవరిలో దుబాయ్ వేదికగా ఇరు దేశాల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరిగాయి. మరోవైపు, అఫ్గాన్‌లో అల్‌ఖైదా, ఐసిస్, తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్ వంటి ఉగ్రముఠాల ఉనికిపై న్యూదిల్లీ ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉంది. ఈ నేపథ్యంలోనే తాజాగా తాలిబన్ మంత్రితో జైశంకర్ చర్చలు జరపడం తాజా పరిస్థితుల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.

### రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మరికల్ : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. సంబంధిత పోలీసుల కథనం వివరాలు ఇలా ఉన్నాయి. మరికల్ మండల కేంద్ర ( మరికల్ మండల్ ) గురువారం రాత్రి కారు, రెండు బైకులను ఢీకొట్టడంతో రెండు బైకులపై ఉన్న మరికల్ పట్టణానికి చెందిన రంగళి శ్రీనివాస్ (శ్రీకాంత్), మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం, నంద్యాల గ్రామానికి చెందిన శివారెడ్డి తీవ్రంగా గాయపడ్డారు..వీరిని చికిత్స నిమిత్తం 108లో మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## పాక్ అదుపులో 21 రోజులపాటు నరకం

న్యూఢిల్లీ,పాక్ రేంజర్ల నిర్బంధంలో గత 21 రోజులుగా ఉన్న సరిహద్దు భద్రతా దళం బీఎస్ఎఫ్ జవాన్ పూర్ణమ్ కుమార్ షా విడుదలైన సంగతి తెలిసిందే. పాక్ అదుపులో ఉన్నప్పుడు ఆయనను నిద్ర పోనివ్వలేదని, దూషించారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. నిర్బంధంలో ఉన్నన్ని రోజులు పాక్ అధికారులు పూర్ణమ్‌ను మూడు ప్రాంతాల్లో తిప్పి ఒక లొకేషన్‌లో జైలు సెల్‌లో ఉంచారు. వారివద్ద ఉన్నన్ని రోజులు చాలావరకు కళ్లకు గంతలు కట్టే ఉంచారని సమాచారం. ఆయనను శారీరకంగా హింసకు గురిచేయలేదు కానీ.. మాటలతో మాత్రం వేధింపులకు గురిచేశారని ఆ వర్గాలు వెల్లడించాయి. కనీసం నిద్ర పోనివ్వలేదని, బ్రష్ చేసుకోవ్వలేదని తెలిపాయి. అలాగే సరిహద్దులో మోహరింపు గురించి, అక్కడ ఉండే సీనియర్ అధికారులు గురించి వివరాలు రాబట్టేందుకు ప్రయత్నించారని పేర్కొన్నాయి. కాంటాక్ట్ వివరాలు ఇవ్వాలని ఆ అధికారులు ఒత్తిడి చేశారని తెలుస్తోంది. అయితే బీఎస్ఎఫ్ నిబంధనల ప్రకారం ఆయన వద్ద ఎలాంటి ఫోన్ లేకపోవడంతో వారికి వివరాలు అందలేదు. ఇక ఈ ప్రశ్నలన్నీ అడిగిన అధికారులు సివిల్ దుస్తుల్లో ఉన్నారని సమాచారం. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి రైతులకు రక్షణగా గత నెల 23న గస్తీ నిర్వహిస్తున్న సమయంలో పూర్ణమ్ అస్వస్థతకు గురయ్యారు. సమీపంలో ఓ చెట్టు- కనబడటంతో దానికింద విశ్రాంతి తీసుకున్నారు. అది పాక్ భూభాగం అన్న విషయాన్ని గుర్తించలేకపోయారు. పాకిస్థాన్ రేంజర్స్ ఆయనను నిర్బంధంలోకి తీసుకున్నారు. జవాన్ విడుదల కోసం రెండు దేశాల భద్రతా దళాలు ఆరు సార్లు చర్చలు జరిపాయి. మరోవైపు పూర్ణమ్ కుటుంబసభ్యులు తీవ్రంగా ఆందోళన చెందారు. గర్భిణి అయిన ఆయన భార్య.. భర్త విడుదల కోసం కేంద్రాన్ని వేడుకున్నారు. కొన్నాళ్లపాటు- భారత్ అధికారుల అభ్యర్థనలు పట్టించుకోకుండా పాక్ రేంజర్లు కాలయాపన చేశారు. అయితే ఈనెల మొదటివారంలో రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ సమీపంలో మన భూభాగంలోకి ప్రవేశించిన పాక్ రేంజర్ మహమ్మదుల్లాను బీఎస్ఎఫ్ అదుపులోకి తీసుకుంది. దీంతో పాకిస్థాన్ పైనా ఒత్తిడి పెరిగింది. ఈ క్రమంలోనే పూర్ణమ్‌ను విడుదల చేసింది. బీఎస్ఎఫ్ కూడా పాక్ రేంజర్‌ను అప్పగించింది.


## ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేయాల్సిందే

న్యూఢిల్లీ,ఆపరేషన్ సిందూర్ తర్వాత, భారత్‌కు అంతర్జాతీయ సమాజం నుంచి మంచి మద్దతు లభిస్తుందని భారత విదేశాంగమంత్రి ఎస్ జై శంకర్ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత, భారతదేశం సింధు జల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నిర్ణయంపై మాట్లాడుతూ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేసే వరకూ ఈ ఒప్పందం నిలిపివేయబడుతుందన్నారు. ఈ క్రమంలో కశ్మీర్‌పై చర్చించాల్సిన ఒకే ఒక అంశం ఉందన్నారు. అది పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించిన భారత భూభాగాన్ని ఖాళీ చేయడం. దీని గురించి చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని జైశంకర్ మరోసారి స్పష్టం చేశారు.కశ్మీర్ సమస్యపై ఎస్.జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంలో మూడో దేశం జోక్యం అవసరం లేదని, ఇది భారత్-పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక అంశమని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం పాకిస్తాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసినట్టు కేంద్రమంత్రి చెప్పారు. పాకిస్తాన్ సైన్యాన్ని కాకుండా,ఉగ్రవాద కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నామని ముందే హెచ్చరించినట్లు పేర్కొన్నారు. అనవసరంగా పాకిస్తాన్ ఈ సలహాను పట్టించుకోలేదన్నారు. భారతదేశంపై చేసిన దాడికి మా సైన్యం గట్టి ప్రతీకారం తీర్చుకుందన్నారు. శాటిలైట్ చిత్రాలు ఈ ఆపరేషన్‌లో పాకిస్తాన్‌కు జరిగిన భారీ నష్టాన్ని, భారతదేశానికి అతి తక్కువ నష్టాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని జైశంకర్ గుర్తు చేశారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత సైన్యం తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిందన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత తీవ్రవాద రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాద సంస్థను నిషేధించాలని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్ డిమాండ్ చేసింది. ఈ సంస్థకు వ్యతిరేకంగా ఆధారాలను సమర్పించేందుకు భారత్ సిద్ధంగా ఉంది. జైశంకర్ ఈ విషయంపై మాట్లాడుతూ పహల్గామ్ దాడిలో దోషులకు కఠిన శిక్ష విధించాలని ఐక్యరాజ్య సమితి సభ్యులు స్పష్టం చేశారు. ఈ విషయంలో భారత్‌కు అంతర్జాతీయ మద్దతు లభిస్తోందన్నారు. భారత్ దాడి తర్వాత పాకిస్తాన్ కూడా చైనా డ్రోన్లను ఉపయోగించినట్లు- జైశంకర్ వ్యాఖ్యానించారు. ప్రపంచం ఈ దాడిని చూసిందని అన్నారు.

## సర్దుకుపోవాల్సిందే !

అమరావతి,ఏపీలో కమలనాథులు పూర్తి నైరాశ్యంలో కూరుకుని పోయారని అంటున్నారు. మూడు పార్టీల పొత్తుతో ఏపీలో అధికారంలోకి వచ్చామన్న ఆనందం వారికి ఎక్కడా లేకుండా పోయింది అని అంటున్నారు.ఏపీలో కమలనాధులు పూర్తి నైరాశ్యంలో కూరుకుని పోయారని అంటున్నారు. మూడు పార్టీల పొత్తుతో ఏపీలో అధికారంలోకి వచ్చామన్న ఆనందం వారికి ఎక్కడా లేకుండా పోయింది అని అంటున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వంలో పెద్దన్నగా టీడీపీ ఉంటే జనసేన రెండవ ప్లేస్ లో ఉంది. ఇక బీజేపీ ఏపాటి తీసుకుంటే జూనియర్ పార్టనర్ మాదిరిగా ఉంది అని అంటున్నారు.నామినేటెడ్ పదవుల పంపిణీలో ఈ విషయం స్పష్టంగా కనిపిస్తోంది అని అంటున్నారు. మేజర్ షేర్ ఎటూ టీడీపీకి వెళ్ళినా ఆ తరువాత జనసేనకు రావాల్సిన వాటా దక్కుతోందని ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ముగ్గురు ఎంపీలు ఉన్న బీజేపీకి దానికి తగిన వాటా అయితే దక్కడంలేదు అని అంటున్నారు.ఇప్పటికి అనేక విడతలుగా పదవుల పంపిణీ జరిగింది. కానీ బీజేపీ నుంచి ఆశావహులకు మాత్రం పెద్దగా దక్కలేదు అని చెబుతున్నారు. తాజాగా టీటీడీ టీడీఎంఎస్ చైర్మన్ పోస్టు భర్తీ విషయం తీసుకున్నా ఇతర కీలకమైన నామినేటెడ్ పదవుల తీరు చూసినా బీజేపీ దాకా వచ్చేసరికి ఒకటీ అరా పదవులు ఇస్తున్నారు అని అంటున్నారు.దానికి కారణం ఏమిటి అని అంటున్నారు. కేంద్రంలో బీజేపీకి కావాల్సిన రాజ్యసభ ఎంపీల పదవులు ఇస్తున్నారు. అలాగే టీడీపీ ఎంపీల మద్దతుతో కేంద్ర ప్రభుత్వం నడుస్తోంది. దాంతో కేంద్ర పెద్దలను సంతృప్తి పరిస్తే చాలు అని భావిస్తున్నారు అని అంటున్నారు. దాంతో ఏపీలో లోకల్ లీడర్స్ కి ఏ పదవులూ దక్కడంలేదని అంటున్నారు.ఇక ఈ విషయంలో కేంద్రం ప్రత్యేకంగా జోక్యం చేసుకుంటేనే తప్ప ఎవరికైనా పదవులు దక్కుతాయి తప్ప ఏపీలో కూటమిలో బీజేపీ ఉంది అన్నది మాత్రం ఎవరికీ తెలియకుండా పోతోంది అని అంటున్నారు. పదవుల కోసం ఆశలు పెట్టుకున్న మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహా రావు, అలాగే విష్ణు వర్ధన్ రెడ్డి లాంటి వారి విషయం తీసుకుంటే ఇపుడు పూర్తిగా సైలెంట్ మోడ్ లోకి వెళ్ళారని అంటున్నారు.ఏదేది కూటమి పాలనలో ప్రాధాన్యతలు ఎవరికి ఏమిటి అన్నది బాగా తెలిసిందని అంటున్నారు. దాంతో కేంద్రంలో బీజేపీకి ఏపీ కూటమి పార్టీలతో అవసరాలు అలాగే ఏపీ కూటమి నేతలు తమ వద్ద ఉన్న పదవుల విషయంలో తమ అవసరాలను చూసుకుంటూ ఎంపిక చేస్తున్నారు అని అంటున్నారు.దాంతో ఏపీ బీజేపీ నేతలు ఇక పదవుల మీద పెద్దగా ఆశలు అయితే పెట్టుకోవడం లేదు అనే అంటున్నారు. మరో విషయం ఏమిటి అంటే బీజేపీలో గట్టిగా నిలబడి పదవులు కావాలని అడిగే నాయకుడు కూటమి పెద్దలను ఒప్పించే వారు రాష్ట్ర స్థాయిలో లేకపోవడం కూడా ఒక లోటుగా ఉందని వాపోతున్నారు.

# 'శాంతిదూత' ట్రంప్!



వాషింగ్టన్,అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అంత సులభంగా అర్థం కారని ఆయన గల్ఫ్ దేశాల పర్యటన తీరుతెన్నులు చూస్తే తెలుస్తుంది. తాను అధికారంలోకొస్తే పశ్చిమాసియాలో సాగుతున్న 'అంతూ దరీ లేని యుద్ధాలకు' ముగింపు పలుకుతానని అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ఆయన తరచు అనే వారు. ప్రస్తుతం కొనసాగుతున్న నాలుగు రోజుల గల్ఫ్ పర్యటనలో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు గమనిస్తే ఆ వాగ్దానాన్ని ఆయన నెరవేర్చదల్చుకున్నట్టు కనబడుతోంది. తన రెండో దశ పాలనలో ట్రంప్ మొదలెట్టిన తొలి విస్తృత విదేశీ పర్యటన ఇది. ఈ ప్రాంతంలోనే ఉన్న ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లకపోవటం ఆయన తాజా వైఖరికి సంకేతం. ఇది ఎన్నాళ్లుంటుందన్నది తెలియక పోయినా చేస్తున్న ప్రకటనలైతే భిన్నంగా ఉన్నాయి. ఇరాన్‌తో అమెరికా 46 ఏళ్లుగా సాగిస్తున్న 'అప్రకటిత యుద్ధం' ఇక కొనసాగనీయరాదన్న అభిప్రాయం ఉందని మంగళవారం సౌదీ అరేబియాలోని రియాద్‌లో ఆయన ప్రకటించారు. బుధవారం సిరియా అధ్యక్షుడు అహ్మద్ అల్- షారాతో భేటీ అయ్యారు. ఇజ్రాయెల్‌తో మంచి సంబంధాలు నెలకొల్పుకొనాలని సలహా ఇచ్చారు. అల్-షారాకు గతంలో అల్ కాయిదాతో, ఐఎస్‌తో సంబంధాలుండేవి. ఈ భేటీకి ముందే గల్ఫ్ సహకార మండలి(జీసీసీ) సదస్సులో సిరియాపై ఆంక్షలు ఎత్తేస్తున్నట్టు తెలియజేశారు. ఈ నిర్ణయాలపై ఇజ్రాయెల్ అలిగినా, మరొకరు అభ్యంతర పెట్టినా ఆయన ఖాతరు చేయదల్చుకున్నట్టు లేరు. గత నెలలో ట్రంప్‌ను కలిసి సిరియాపై ఆంక్షలు కొనసాగించాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ వేడుకున్నారు. ఇరాన్ విషయంలో అయితే చాలా చెప్పివుంటారు. సిరియాపై ఆంక్షలు ఎత్తేయటం, ఇరాన్‌తో చెలిమికి సిద్ధపడటం నెతన్యాహూకు ససేమిరా ఇష్టం లేదు. కానీ లీకుల ద్వారా తప్ప నేరుగా తన అసమ్మతిని ఇంతవరకూ తెలియజేయలేదు. ఆ మధ్య ట్రంప్ ఇందుకు భిన్నంగా మాట్లాడారు. అణు ఒప్పందాన్ని అంగీకరించి, శాంతికి సిద్ధపడకపోతే ఇరాన్ భారీ స్థాయి ఒత్తిడులు ఎదుర్కొనక తప్పదని హెచ్చరించారు. కానీ ట్రంప్ తాజా ధోరణి అందుకు భిన్నంగా ఉంది. ఇరాన్‌తో చెలిమి గురించి ఆయన ఏదో మాటవరసకు అనలేదు. 'ప్రస్తుతం అమెరికాకు అత్యంత సన్నిహిత దేశాలు కొన్ని తరాల కిందట మాపై శత్రుత్వంతో చెలరేగినవే' అని గుర్తుచేశారు. సిరియా, ఇరాన్‌ల విషయంలో తన వైఖరి మారటానికి సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ కారణమని ఆయన జీసీసీ వేదికపైనే ప్రకటించారు కూడా. యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదార్లు ఇజ్రాయెల్‌పై విరుచుకుపడుతూనే ఉన్నా ఈనెల 5న వారితో అవగాహనకొచ్చారు. స్నేహంలోనైనా, శత్రుత్వంలోనైనా ట్రంప్ తీరే వేరని ఆయన నిర్ణయాలు తెలియజేస్తున్నాయి. మూడేళ్లనాడు అప్పటి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సౌదీ వచ్చినప్పుడు దేశంలో మానవహక్కులు అడుగంటుతున్న వైనంపై సౌదీ యువరాజును నేరుగా ప్రశ్నించారు. 2018లో జర్నలిస్టు జమాల్ ఖషోగ్గి ప్రాణం తీయించడాన్ని ప్రస్తావించారు. ఈ మాదిరి హత్యలు తమకు సమ్మతంకావని చెప్పారు. అందుకే కావొచ్చు... ఇప్పుడు ట్రంప్‌కు ఎదురైన స్వాగతసత్కారాల వంటివి బైడెన్‌కు లభించలేదు. సౌదీ గడ్డపై గతకాలపు అమెరికా అధ్యక్షుల్ని నిశితంగా విమర్శించటానికి ట్రంప్ వెనకాడలేదు. అమెరికన్ సమాజం గురించి కాస్తయినా తెలియనివారు ఎంతో జటిలమైన గల్ఫ్ సమాజాల్లో జోక్యం చేసుకోవటానికి ఎగబడ్డారని వ్యాఖ్యానించటం చిన్న విషయం కాదు. పశ్చిమాసియా దేశాలతో ఎన్ని వేల కోట్ల డాలర్ల ఒప్పందాలు కుదుర్చుకోగలమన్నదే ఆయన ఆరాటంగా కనబడు తోంది. దానికి తగ్గట్టే మంగళవారం సౌదీతో 14,200 కోట్ల డాలర్ల మేర ఆయుధ ఒప్పందంపై సంతకాలయ్యాయి. ఇదిగాక అమెరికాలో 60,000 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టబోతున్నట్టు యువరాజు ప్రకటించారు. ట్రంప్ దీంతో సంతృప్తిపడలేదు. దీన్ని లక్ష కోట్ల డాలర్లకు పెంచాలని ఆ వేదికపైనుంచే కోరారు. సౌదీతో అమెరికాకు ఎప్పుడూ మంచి స్నేహసంబంధాలేవున్నా ఈ స్థాయి ఒప్పందాలెప్పుడూ లేవు. ఒక పరిశోధక సంస్థ నివేదిక ప్రకారం 2010%-%20 మధ్య అమెరికాకు సౌదీతో 10,000 కోట్ల డాలర్ల విలువైన ఆయుధ ఒప్పందాలు మాత్రమే కుదిరాయి. స్నేహం పేరుతో అమెరికాను దోచుకుంటున్నారని నాటో భాగస్వామ్య దేశాలైన పాశ్చాత్య మిత్రులపై తరచూ విరుచుకుపడే ట్రంప్...పశ్చిమాసియా దేశాలకు ఏ కష్టమొచ్చినా అమెరికా దృఢంగా నిలబడుతుందని హామీ ఇవ్వటం గమనార్హం. ఇంధన అవసరాల్లోనూ, రక్షణరంగంలోనూ పనికొచ్చే అత్యంత విలువైన లిథియం, కోబాల్ట్‌లతోపాటు థోరియం వంటి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ అన్వేషించి అమెరికా చేర్చటానికి సౌదీ%-%అమెరికా ఖనిజ సంస్థల మధ్య ఈ పర్యటనలో 900 కోట్ల డాలర్ల ఒప్పందం కుదరటంతో ట్రంప్ సంతోషానికి పట్టపగ్గాల్లేవు. అందువల్లే పశ్చిమాసియాకు శక్తి మంతమైన సెమీ కండక్టర్ చిప్స్, ఏఐ డేటా సెంటర్లకు పనికొచ్చే కీలక విడిభాగాల ఎగుమతులకు ఆయన పచ్చజెండా ఊపారు. ఇది సంప్రదాయ అమెరికా విదేశాంగ విధానానికి భిన్నం.ఈ పర్యటనలో ట్రంప్ స్వకార్యమూ నెరవేర్చుకుంటున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. దేశ ప్రయోజనాలకూ, అధ్యక్షుడిగా ఆయన నిర్ణయాలకూ చుక్కెదురన్నది విమర్శకుల వాదన. ట్రంప్ సొంత సంస్థకు సారథ్యం వహిస్తున్న ఆయన కుమారులు గత కొన్నివారాలుగా గల్ఫ్‌లో తిష్ఠ వేసి తమ సంస్థ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారనీ, కుదిరిన ఒప్పందాలన్నీ వారికి మేలు కలిగించేవేననీ అంటున్నారు. ఏది ఏమైనా ట్రంప్ వైఖరి మళ్లీ మారేలోగా పశ్చిమాసియా చక్కబడితే ప్రపంచానికి అంతకన్నా కావాల్సిందేమీ లేదు.

# రెడ్ బుక్‌ను వదిలేది లేదు...

అనంతపురం,రెడ్ బుక్ మరువను... కేడర్‌ను ఇబ్బంది పెట్టిన వారిని వదలనని అంటూ మంత్రి నారా లోకేష్ మరోసారి స్పష్టం చేశారు..ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేయలేనిది 11నెలలో చేసి చూపించాం అని లోకేష్ అన్నారు.. కరెంటు చార్జీలు పెంచమని చెప్పాం. జగన్ నిర్వాకం వల్లే ట్రూ అప్ చార్జీలు వేయాల్సి వస్తోంది. దీనిపై మనం మాట్లాడకపోతే దెబ్బతింటాం. 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ఇచ్చాం. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రానికి పెద్దఎత్తున కంపెనీలు వస్తున్నాయి. అనంతపురానికి రూ. 22వేల కోట్ల విలువైన భారీ సోలార్ విండ్ ప్రాజెక్టు వస్తోంది. విశాఖకు టీసీఎస్ డెవలప్ మెంట్ సెంటర్ వస్తోంది. రాబోయే ఐదేళ్లలో మనపిల్లలకు ఉద్యోగాలు వస్తాయన్నారు.. ప్రతి కార్యకర్త మన ప్రభుత్వం చేసింది చెప్పుకోవాలి, భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా 4వేల పెన్షన్ ఇవ్వడం లేదు. అవ్వతాతలకు అండగా నిలిచేందుకే పెన్షన్ పెంచాం, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నాం. వాటిగురించి పార్టీ కార్యకర్తలంతా ప్రజల్లోకి వెళ్లి మాట్లాడాలని పిలుపునిచ్చారు.. గుంతకల్లు నియోజకవర్గం గుత్తి సమీపంలోని రామరాజుపల్లిలో ఉత్తమ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న లోకేష్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే కసితో పనిచేయాలి. బాబు సూపర్ - 6, బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ-లో పార్టీ తరపున పలు హామీలు ఇచ్చాం. ఒక్కొక్కటిగా వాటిని అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటు-న్నాం. 11 నెలల ప్రజాప్రభుత్వంలో వృద్ధాప్య పెన్షన్ 4వేలకు, వికలాంగ పెన్షన్ 6వేలకు పెంచాం. రాష్ట్రవ్యాప్తంగా పేదల ఆకలితీర్చే అన్నక్యాంటీ-న్లు ప్రారంభించాం. ఉచిత గ్యాస్ పథకాన్ని అమలు చేస్తున్నాం. ఈ పథకంలో నిబంధనలు సడలించి లబ్ధిదారుల ఎకౌంట్ లో నేరుగా డబ్బులు చేయాలని నిర్ణయించాం. మత్స్యకారులకు ఆర్థికసాయం అందించాం, చేనేతలకు 200 యూనిట్ల విద్యుత్ ఇచ్చాం. రోడ్లపై గుంతలన్నీ పూడ్చుకుంటూ వస్తున్నాం. జూన్ మాసంలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు ఇస్తాం. ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ ముందుకెళ్తున్నాం అని తెలిపారు.. అయితే, మన ప్రభుత్వం స్కూళ్లు మూసివేస్తుందని వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు నారా లోకేష్. ఒక్క పాఠశాలను కూడా మూయడం లేదు. అది మన లక్ష్యం కాదు. ఒక క్లాస్ కు ఒక టీచర్ ఉండాలన్నదే మన ధ్యేయం. మన ప్రభుత్వంలో వచ్చేనాటికి కేవలం 1200 స్కూళ్లలో క్లాసుకో టీచర్ ఉంటే, ఇప్పుడు 9800 మోడల్ ప్రైమరీ స్కూళ్లు ఉన్నాయి. గతంలో ప్రభుత్వ స్కూళ్లలో 45లక్షల మంది విద్యార్థులు ఉండగా, ఇప్పుడు 33లక్షలకు పడిపోయారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతాం. మంత్రి నారాయణ సహకారంతో ప్రభుత్వ జూనియర్ కాలేజిల్లో మంచి ఫలితాలు వచ్చాయి. మన ప్రభుత్వం జూన్ మాసానికి సంవత్సరం అవుతుంది. జూన్ నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇస్తాం. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా అన్నీచేస్తాం. బీజేపీ, జనసేన పార్టీతో కలిసి పొత్తుతో పోటీ-చేశాం. నామినేటెడ్ పదవుల విషయంలో వారితో మాట్లాడి పదవులు ఇస్తున్నాం. కొందరు వైసీపీ వాళ్లు అపోహలు సృష్టిస్తున్నారు, వక్ఫ్ సవరణలు ప్రతిపాదించి ముస్లిం సోదరులకు



అండగా నిలిచాం. ఎవరికీ ఇబ్బంది లేకుండా చూసుకునే బాధ్యత టీడీపీ చూసుకుంటుంది. జనసేనతో కలిసి పోటీ- చేశాం, భవిష్యత్తులో కలిసే ప్రయాణం చేస్తాం, మా మధ్య ఎలాంటి అరమరికలు లేవు అని స్పష్టం చేశారు..దేశవ్యాప్తంగా విశాఖ స్టీల్ తప్ప అన్ని ప్రైవేటీకరిస్తున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు సాయం చేస్తున్నారు. వైసీపీ వాళ్లు చిచ్చుపెట్టాలని చూస్తారు, సమర్థవంతంగా తిప్పికొట్టండి అని లోకేష్ పిలుపునిచ్చారు.. పార్టీ ఆవిర్భావం తర్వాత ఎప్పుడూ లేనివిధంగా ప్రజలు కూటమికి 94శాతం సీట్లు- ఇచ్చారు. సునామీ మాదిరి ప్రజలు ఇచ్చిన తీర్పుతో చరిత్ర తిరగరాశాం, దీనివెనుక కార్యకర్తల కష్టం, త్యాగాలు ఉన్నాయి. నాలుగున్నర దశాబ్దాల్లో అధికారం, ప్రతిపక్షం రెండూ చూశాం. అయితే గత అయిదేళ్ల లాంటి అరాచక పాలన ఇదివరకెన్నడూ చూడలేదన్నారు.. ఇక, టీడీపీ రెండేళ్లకోసారి చేపట్టే సభ్యత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా చేసి చూపించారు. భారత్ లో ఏ పార్టీకి లేనివిధంగా కోటి సభ్యత్వాలు టీ-డీపీకే సొంతం. దానికి కార్యకర్తల కష్టమే కారణం. కార్యకర్తల బీమాను అయిదులక్షలకు పెంచాం, పేదపిల్లలకు నిరంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత విద్య అందిస్తున్నాం. కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటాం అన్నారు...ఇక, పార్టీ కేడర్ ఎర్ర బుక్ గురించి అడుగుతున్నారు. మన కార్యకర్తలను ఇబ్బందులు పెట్టిన వారిని వదలను.. నా అంతట నేనుగా ఎవరితో గొడవపెట్టు-కోను, మన జోలికి వస్తే మాత్రం వదలను అంటూ హెచ్చరించారు నారా లోకేష్. గత ప్రభుత్వంలో మద్యంలో ఎంత కుంభకోణం జరిగిందో రాష్ట్రమంతా చూస్తున్నారు. ప్రజలను చైతన్య వంతులను చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో కొంచెం సమయం ప-÷-టటొ-చ్చు. కార్యకర్తలు అహంకారం లేకుండా ప్రజల్లోకి వెళ్లి వారి చుట్టూ తిరగాలన్నారు.. పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు కేడర్ కు చేరవేసేందుకు మహానాడు తర్వాత కొత్త యాప్ పై టీడీపీ పేరుతో కొత్త యాప్ విడుదల చేస్తాం. కెఎస్ఎస్, బూత్, క్లస్టర్, అందరికీ ఒకే యాప్ ద్వారా కార్యక్రమాలపై సందేశాలు పంపిస్తాం. ఈనెల 18,19,20 నియోజకవర్గ స్థాయిలో మినీ మహనాడు జరుగుతుంది. 27,28, 29 కడపలో మన పెద్దపండుగ మహనాడు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలంతా ఉత్సాహంగా పాల్గొనాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు..

# క్యాన్సర్‌తో మృతిచెందిన కుటుంబానికి బాసట

హైదరాబాద్,అల్లారుముద్దుగా పెంచుకున్న పాప ఒక్కసారిగా అనారోగ్యానికి గురైంది. ఆసుపత్రికి తీసుకెళితే బ్లడ్ క్యాన్సర్ అని పరీక్షల్లో తేలింది. పాపను రక్షించుకునేందుకు తల్లిదండ్రులు రూ.లక్షలు వెచ్చించారు. విషయం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి రావడంతో పాప చికిత్సకు రూ. 8 లక్షలు మంజూరు చేశారు. వ్యాధి ముదరడంతో పాప ప్రాణాలు కోల్పోయింది. ఆమె చికిత్సకు గతంలో చేసిన వ్యయానికి సంబంధించి మరో రూ.7 లక్షలను సీఎంఆర్ఎఫ్ నుంచి విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించడంతో అధికారులు ఆ మొత్తాన్ని విడుదల చేశారు. హైదరాబాద్ ఎల్బీ నగర్‌కు చెందిన రఘు, మంజుల దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె వేదవల్లికి (5) 2022లో తీవ్ర జ్వరం రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు ఆమెకు బ్లడ్ క్యాన్సర్ అని తేల్చారు. పాపను రక్షించుకునేందుకు రెండేళ్ల పాటు తల్లిదండ్రులు పలు ఆసుపత్రుల చుట్టూ తిప్పారు. చికిత్స వ్యయం నానాటికీ భారమవడంతో 2024లో ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో వేదవల్లి చికిత్సకు

## వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్

హైదరాబాద్,హైదరాబాద్‌లో మరోసారి ఈడీ సోదాలు కలకలం సృష్టించాయి. ముంబయి వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్‌లో దర్యాప్తును ఈడీ ముమ్మరం చేసింది. ముంబయి వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్‌లో భాగంగా ఈడీ అధికారులు.. ముంబై, హైదరాబాద్‌తో పాటు 12 ప్రాంతాల్లో గురువారం సోదాలు నిర్వహించారు. ముంబైలో టౌన్‌ప్లానింగ్ డిప్యూటీ-డైరెక్టర్‌గా పనిచేస్తున్న వైఎస్ రెడ్డి నివాసంలో ఈడీ అధికారులు తనిఖీలు చేసి.. భారీగా నగదును గుర్తించినట్లు సమాచారం. మొత్తం రూ.9 కోట్లకు పైగా నగదుతో పాటు రూ.23.25 కోట్లు విలువ చేసే బంగారం, వజ్రాలను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా గురువారం ముంబయి, హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. రూ.9.04 కోట్ల నగదు, రూ.23.25 కోట్లు విలువ చేసే బంగారం, వజ్రాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ తెలిపింది. ముంబయిలోని మిరా భయాందర్ కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసింది. ప్రభుత్వ, ప్రైవేటు- స్థలాల్లో అక్రమ నిర్మాణాలకు 2009 నుంచి అనుమతులు ఇచ్చారు. ఈ కేసులో సీతారాం గుప్తా, అరుణ్ గుప్తా కీలక నిందితులుగా ఉన్నారు. నిందితులు అధికారులతో కలిసి ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టి ప్రజలకు విక్రయించినట్టు- దర్యాప్తులో తేలింది. ఇందులో భాగంగా వీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ డిప్యూటీ- డైరెక్టర్ వైఎస్ రెడ్డి నివాసంలో ఈడీ సోదాలు నిర్వహించింది. సోదాల్లో నిందితుల ఇళ్లలో నగదు, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ తెలిపింది.

## బహుభార్యత్వం దుర్వినియోగాన్ని సహించం

లక్నో,అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ముస్లిం వ్యక్తి ఎంత మందినైనా పెళ్లి చేసుకోవచ్చని,కానీ దానికి సరైన కారణం ఉండాలన్నది. భార్యలందర్నీ ఆ వ్యక్తి సమానంగా చూసుకోవాలని కోర్టు తన తీర్పులో పేర్కొన్నది. భార్యలందర్నీ సమానంగా చూసుకోలేని పక్షంలో ముస్లిం వ్యక్తి మరో వివాహానికి అర్హుడు కాదని కోర్టు చెప్పింది.జస్టిస్ రుణ్ కుమార్ సింగ్ దేశ్‌వాల్ నేతృత్వంలోని సింగిల్ బెంచ్ ఈ తీర్పునిచ్చింది. బహుభార్యత్వాన్ని ఖురాన్ ఆమోదిస్తుందని, కానీ సరైన కారణం ఉండాలని కోర్టు చెప్పింది. ఖురాన్‌లో ఉన్న ఆ వెసలుబాటును స్వార్థ ప్రయోజనాల కోసం మగవాళ్లు వాడుకుంటున్నట్లు కోర్టు పేర్కొన్నది.షరతు ప్రకారం బహుభార్యత్వం ఆమోదంయోగ్యమని కోర్టు తెలిపింది. మొరాబాద్‌కు చెందిన జిల్లా కోర్టు ఓ పిటీషనర్‌కు సమన్లు జారీ చేసిన కేసులో.. అలహాబాద్ హైకోర్టు ఈ కీలక తీర్పును ఇచ్చింది. మొదటి పెళ్లి గురించి దాచి పెట్టాడని, రిలేషన్‌లో ఉన్న సమయంలో తనను లైంగికంగా వేధించాడని రెండో భార్య తన ఫిర్యాదులో పేర్కొన్నది. ముస్లిం చట్టాల ప్రకారం ఇస్లాంలో కొన్ని సందర్భాల్లో ఒకటి కన్నా ఎక్కువ పెండ్లిళ్లు చేసుకునే సౌలభ్యం ఉన్నట్లు హైకోర్టు తెలిపింది. కానీ దీనికి కొన్ని నిబంధనలు ఉంటాయన్నది. అయితే ఖురాన్ కల్పించిన ఆ పరిమితులను ఉల్లంఘిస్తూ దుర్వినియోగం చేస్తున్నట్లు కోర్టు పేర్కొన్నది. బహుభార్యత్వాన్ని ఖురాన్ ఆమోదించడానికి ఓ కారణం ఉందని, పూర్వం ఓ దశలో చాలా మంది మహిళలు వితంతువులు అయ్యేవారని, పిల్లలు అనాథలయ్యేవారని, అరబ్ దేశాల్లో ఇలాంటి సమస్య ఎక్కువగా ఉండేదని, మదీనాలో ముస్లిం వర్గానికి తీవ్ర నష్టం జరిగిందని, ఆ దశలో బహుభార్యత్వాన్ని ఖురాన్ అంగీకరించిందని, అనాథ పిల్లలను.. వారి తల్లులను రక్షించే ఉద్దేశంతో ఆ ప్రతిపాదన జరిగినట్లు- కోర్టు తన తీర్పులో అభిప్రాయపడింది.

## మసూద్ అజార్ ఎక్కడ?

న్యూఢిల్లీ,అంతకు మించిన కుతంత్రాల్ని వండి వార్చే పాక్ కు తోడైన వినాశకారి జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజార్. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదంలో జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ గురించి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడికి కర్త.. కర్మ.. క్రియ అతడే.మంచోళ్లతో స్నేహం చేస్తే మంచే వస్తుందని.. అదే చెడ్డోళ్లతో చేస్తే చికాకులు తప్పవంటూ మన పెద్దోళ్లు చెబుతుండేవారు. దాయాది పాక్ తాజా పరిస్థితి చూస్తే ఈ మాటల్లో నిజం ఎంతన్న విషయం ఇట్టే అర్థమవుతుంది. అర్థం లేని ఆవేశాన్ని.. అంతకు మించిన కుతంత్రాల్ని వండి వార్చే పాక్ కు తోడైన వినాశకారి జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజార్. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదంలో జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ గురించి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడికి కర్త.. కర్మ.. క్రియ అతడే.అతగాడి మూర?త్వం అతనికి ఆశ్రయం ఇవ్వటంతో పాటు.. అతని సలహాలను అమలు చేయటం ద్వారా పాకిస్తాన్ ఇప్పుడు కోలుకోలేని దెబ్బకు కారణమయ్యారన్నది మర్చిపోకూడదు. ఉగ్రవాదులకు.. ఉగ్ర క్యాంపులకు కేరాఫ్ అడ్రస్ గా పాక్ ను మార్చేసిన.. ఆ దేశ పాలకుల్ని తన గుప్పిట్లో పెట్టుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించే ఈ జైషే మహమ్మద్ చీఫ్ దెబ్బకు పహల్గాం ఉగ్రదాడి.. అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్... దీనికి ప్రతిగా పాక్ సైన్యపు దాడులు చేపట్టటం.. ఈ నేపథ్యంలో దాయాదికి తగిన రీతిలో గుణపాఠం చెప్పేందుకు వీలుగా భారత్ ప్లాన్ చేసింది.అనుకున్నట్లే తాము వేసుకున్న అంచనాలకు తగ్గట్లే పాక్ ఎయిర్ బేస్ మొదలుకొని పాక్ లోని పలు కీలక ప్రాంతాల్లో దాడులను చేపట్టింది భారత్. అయితే.. రోజులు గడుస్తున్న కొద్దీ పాక్ మీడియా మొదలుకొని అంతర్జాతీయ మీడియా వరకు పాక్ పైన భారత్ దాడులు ఎంత తీవ్రంగా ఉన్నాయన్న విషయాన్ని స్పష్టం చేశాయి. ఇదంతా ఒక ఎత్తు అయితే.. పాక్ పంచాయితీలకు అసలుసిసలు సొల్యూషన్ పాక్ అక్రమిత కశ్మీర్ భారత్ కు అప్పగించటమే. అయితే.. ఈ పంచాయితీ ఇప్పట్లలో తెగేది కాదు.ఇంతవరకు బాగానే ఉన్నా..తాజా పరిణామానికి కారకులు ఎవరన్న ప్రశ్నకు ఎవరైనా చెప్పే సమాధదనం జైషే మహమ్మద్. పాకిస్తాన్ ఎదుర్కొంటున్న తాజా దుస్థితి ఇతడి కారణంగా వచ్చిందన్నది తెలిసిందే. అతడ్ని వెనకేసుకొచ్చి.. అతను పన్నిన విష వ్యూహానికి అడ్డంగా బుక్ అయ్యింది ఆ దేశ ప్రజలు.. ప్రభుత్వమే. సైన్యం చేతిలో బొమ్మలా ఆడే పాక్ ప్రభుత్వం ఇంతకు మించి చేయగలిగింది కూడా ఏమీ ఉండదు. ఆపరేషన్ సిందూర్ లో భారీగా నష్టపోయిన జైష్ ఎ మహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ వ్యక్తిగతంగా తన కుటుంబాన్ని పోగొట్టుకోవాల్సి వచ్చింది. వందకు పైగా దళ సభ్యుల్ని భారత సైన్యం జరిపిన దాడులు మట్టుబెట్టాయి. కాకుంటే.. అతను మాత్రం ఈ దాడుల నుంచి తప్పించుకున్నాడు.అప్పటి నుంచి అతడి ఆచూకీ మీద ఎలాంటి వార్తలు రావట్లేదు. మరి.. అతను ఎక్కడ ఉన్నట్లు? ఏం చేస్తున్నట్లు? లాంటి ప్రశ్నలకు సమాధానాలు లేవు. ఇలాంటి వేళ.. అతను ఎక్కడ ఉండే అవకాశం ఉందన్న విషయంపై కొన్ని వర్గాలు జరిపిన శోధనలో తేలిందేమంటే.. జైషే ఎ మహమ్మద్ ప్రధాన కార్యాలయం వెనుక భాగంలోని బంకర్ లో సురక్షితంగా ఉన్నట్లుగా చెబుతున్నారు. భారత సైన్యం జరిపిన వైమానిక దాడుల్లో అతని భార్య.. సోదరి.. ఆమె భర్త.. మేనల్లుడు.. మరో మేనకోడలు.. తన ఐదుగురు పిల్లల్ని పోగొట్టుకోవాల్సి వచ్చింది.ఇతడి కోసం వేట ప్రారంభించిన భారత ప్రభుత్వానికి దొరక్కుండా ఉండేందుకు విశ్వ

# ఆపరేషన్ సిందూర్‌లో ఎస్-400 కీలకం



సెంట్రల్ డెస్క్, ఇండియా గగనతల రక్షణ వ్యవస్థకు.. ఎస్-400 సిస్టమ్ కీలకంగా మారింది. పాక్ ప్రయోగించిన మిసైళ్లు సహా అనేక గగనతల దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టింది. ఇప్పుడు.. అంతకుమించిన కెపాసిటీ గల ఎస్-500 మిసైల్ విధ్వంసక వ్యవస్థను కూడా అందించేందుకు రష్యా బంపర్ ఆఫర్ ఇచ్చింది. భారత్‌లో వీటిని తయారుచేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రతిపాదించింది. ఇప్పుడు.. వరల్డ్ వైడ్ ఇదే హాట్ టాపిక్‌గా మారింది. ఇదే సమయంలో.. ఎస్500 రక్షణ వ్యవస్థ.. ఎస్400 కంటే ఎంత అడ్వాన్స్‌డ్‌గా ఉండబోతోంది? అది ఎలా పనిచేస్తుందన్న చర్చ కూడా మొదలైంది. ఎస్500 ప్రోమిథియస్.. సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్, యాంటీ బాలిస్టిక్ మిసైల్ సిస్టమ్. ఇది.. భూమి మీద నుంచి గాల్లోని మిసైళ్లను పక్కాగా కూల్చేస్తుంది.

**హైపర్‌సోనిక్ మిస్సైల్ వచ్చినా ఖతమే..**

ఎస్400 ప్రధానంగా యుద్ధ విమానాలు, క్రూయిజ్ మిసైళ్లు, డ్రోన్లు, స్టెల్త్ ఫైటర్ జెట్స్‌ని టార్గెట్ చేసే ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్. బాలిస్టిక్ మిసైళ్లని కూడా 60 కిలోమీటర్ల దూరంలో అడ్డుకోగలదు. ఇక.. ఎస్500.. ఎస్400కి కంప్లీట్ వెర్షన్‌గా తయారుచేశారు. ఇది.. ఇంటర్‌కాంటినెంటల్ బాలిస్టిక్ మిసైళ్లతో పాటు హైపర్‌సోనిక్ క్రూయిజ్ మిసైల్స్, తక్కువ ఎత్తులో ఉన్న శాటిలైట్లు, స్పేస్ ఆయుధాలను కూడా టార్గెట్ చేయగలదు. బాలిస్టిక్, హైపర్‌సోనిక్ మిసైళ్లను కూల్చడంలో కీలకంగా ఉంది. ఎస్400 రేంజ్.. 400 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూల్చగలుగుతుంది. అదే.. ఎస్500.. 400 నుంచి 500 కిలోమీటర్ల దూరంలోని టార్గెట్లను సులువుగా ఛేదిస్తుంది. బాలిస్టిక్ మిసళ్లైని 600 కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పుడే పసిగడుతుంది. ఎస్400 కంటే ఎక్కువ దూరంలో ఉన్న టార్గెట్లను గుర్తించి కూల్చేయగలదు. ఎస్400.. 30 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉన్న టార్గెట్లను ఎదుర్కోగలదు. ఎస్500 ఆల్టిట్యూడ్ రేంజ్ అంతకుమించి ఉంది. 180 నుంచి 200 కిలోమీటర్ల ఎత్తులోనూ.. శత్రు దేశాల అస్త్రాలను అడ్డుకొని కూల్చేయగలదు.

**ఎస్-500 యాంటీ బాలిస్టిక్ మిసైల్ సిస్టమ్**

ఈ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ రెస్పాన్స్ టైమ్ కూడా అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఎస్400 సిస్టమ్ టార్గెట్లని గుర్తించి.. 10 సెకన్లలోనే యాక్షన్ మొదలుపెడుంది. అదే.. ఎస్500 అయితే.. కేవలం 4 సెకన్లలోనే రెస్పాండ్ అవుతుంది. వేగవంతమైన టార్గెట్లను ఎదుర్కోవడంలో కీలకంగా ఉంటుంది. ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ని మరింత శత్రుదుర్భేద్యంగా మారుస్తుంది. ఎస్400 సిస్టమ్‌లో ఉన్న మల్టీ ఫంక్షన్ రాడార్.. 36టార్గెట్లని ఒకేసారి ట్రాక్ చేయగలదు. అదే.. ఎస్500 అయితే 80 నుంచి వంద టార్గెట్లను.. ఒకేసారి ట్రాక్ చేయగలదు. ఇందులో ఉన్న అడ్వాన్స్‌డ్ మల్టీ ఫంక్షన్ రాడార్.. స్టెల్త్ టెక్నాలజీ సహా తక్కువ రాడార్ క్రాస్ సెక్షన్ టార్గెట్లను గుర్తించడంలో మెరుగైన కెపాసిటీ కలిగి ఉంది.

**అంతరిక్షంలోని టార్గెట్లను ధ్వంసం చేయగల సత్తా..**

ఎస్-500తో ఇండియా ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ మరింత స్ట్రాంగ్‌గా తయారవుతుంది. దీనిని.. ఎస్-400 కంటే ఎక్కువ సామర్థ్యంతో డిజైన్ చేశారు. ఇది.. శత్రుదేశాల అస్త్రాలనే కాదు.. అంతరిక్షంలోని టార్గెట్లను కూడా ధ్వంసం చేయగలదు. భూమి పైనుంచి దూసుకొచ్చే దాదాపు అన్ని రకాల టార్గెట్లను నాశనం చేయగలిగే కెపాసిటీ దీని సొంతం. ఫైటర్‌జెట్స్, క్రూయిజ్ మిసైల్స్, హైపర్‌సోనిక్ మిసైల్స్, శత్రుదేశ నిఘా శాటిలైట్స్‌ని సైతం కూల్చగలదు. దీని చుట్టూ 600 కిలోమీటర్ల పరిధిలో.. శత్రుదేశం యుద్ధవిమానాల నుంచి అత్యంత అధునాతన మిసైళ్ల దాకా.. ఏవీ కూడా దీని ధాటికి తట్టుకోలేవు. గంటకు దాదాపుగా 25 వేల కిలోమీటర్ల వేగంతో దూసుకొచ్చే టార్గెట్లని కూడా ఏకకాలం లో ధ్వంసం చేయగల సత్తా దీనికి ఉంది. ఎస్-500ను అల్మాజ్ ఆంటే అనే సంస్థ డిజైన్ చేసింది. 2021లో దీన్ని రష్యా అంతరిక్ష భద్రతా దళంలో ప్రవేశపెట్టారు.

**రష్యాతో 5 స్క్వాడ్రన్ల ఎస్-400ల కొనుగోలుకు ఒప్పందం**

ఇప్పటికే.. ఇండియా దగ్గర ఎస్-400 సిస్టమ్ ఉంది. 2018లో రష్యాతో 5 స్క్వాడ్రన్ల ఎస్-400ల కొనుగోలుకు భారత్ ఒప్పందం కుదుర్చుకుంది. ఇప్పటివరకు 3 స్క్వాడ్రన్లు భారత్‌కు చేరాయి. మరో 2 స్క్వాడ్రన్లు.. ఇంకొన్ని నెలల్లో భారత్ చేరుకోనున్నాయి. వీటికి ఎస్-500 ఎయిర్ డిఫెన్స్ కూడా తోడైతే.. ఇక శత్రు దేశాలకు సీన్ సితారైపోతుంది. భారత్ వీటిని సరిహద్దు రాష్ట్రాలైన పంజాబ్, రాజస్థాన్, ఈశాన్య రాష్ట్రాలు, లద్దాఖ్, అరుణాచల్ ప్రదేశ్‌తో పాటు తీర ప్రాంతాలైన ముంబై, చెన్నై, వైజాగ్ నగరాలకు రక్షణగా మోహరించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. చైనా, పాకిస్తాన్ దాడులను తిప్పికొట్టేందుకు వీలుగా.. వీటి మోహరింపు ఉంటుందని రక్షణ నిపుణులు చెబుతున్నారు.

# ట్రంప్ వ్యాఖ్యలను పట్టించుకోవద్దు

వాషింగ్టన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఆ దేశానికి చెందిన మాజీ అధికారి మైఖేల్ రూబిన్ సంచలన కామెంట్లు చేశారు. ట్రంప్ ఓ కామెడీ పీస్ అని, భారతీయులు అతడ్ని పట్టించు కోవాల్సిన పని లేదని అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. భారత్, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం ఆపింది తానేనని ట్రంప్ ప్రచారం చేసుకుంటున్న సంగతి తెలిసిందే. భారత్, పాకిస్తాన్‌లు కలిసి భోజనం కూడా చేయాలని ట్రంప్ అన్నారు. ట్రంప్ ప్రచారంపై పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్ మాట్లాడుతూ.. ప్రతీ దానికి తానే కారణమని ట్రంప్ గొప్పలు చెప్పుకుంటూ ఉంటాడు. మీరు గనుక ట్రంప్‌ను అడిగితే.. ఒంటి చేత్తో వరల్డ్ కప్ సాధించానంటాడు. ఇంటర్‌నెట్‌ను కనిపెట్టింది తానేనంటాడు. క్యాన్సర్‌ను నయం చేసింది కూడా తానేనంటాడు. ఈ విషయంలో భారతీయులది కూడా అమెరికన్ల పరిస్థితే. భారతీయులు ట్రంప్ మాటల్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. పాకిస్తాన్ మీద కూడా ఆయన దారుణమైన కామెంట్లు చేశారు. పాకిస్తాన్‌ను కుక్కతో పోల్చారు. ఇండియా దెబ్బకు పాకిస్తాన్ తోక ముడిచిన కుక్కలా పారిపోయిందని అన్నారు. భారత్, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం ఆగిపోవటంలో తన పాత్ర ఎంతో ఉందని డొనాల్డ్ ట్రంప్ ప్రతీ చోటా చెప్పుకుని తిరుగుతున్నారు. వీలు చిక్కినప్పుడల్లా యుద్ధం గురించే మాట్లాడు తున్నారని మండిపడ్డారు. మేము అణుయుద్ధాన్ని ఆపాము. లేదంటే అదో దారుణమైన అణు యుద్ధం అయి ఉండేది. యుద్ధం కారణంగా లక్షల మంది ప్రాణాలు పోయి ఉండేవి. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, సెక్రటరీ ఆఫ్ స్టేట్ మార్కో రూబిన్‌లకు నా కృతజ్ఞతలు. గత శనివారం నా కారణంగానే రెండు దేశాల మధ్య యుద్ధం వెంటనే ఆగిపోయింది. రెండు దేశాల దగ్గర చాలా అణు బాంబులు ఉన్నాయి. రెండు దేశాలు యుద్ధం ఆపడానికి మేము ఎంతో సాయం చేశాము. వ్యాపార పరంగా కూడా సాయం చేస్తున్నాము. యుద్ధం ఆపితేనే వ్యాపారం చేస్తామని చెప్పాము. లేదంటే వ్యాపారం చేయము అని స్పష్టం చేశామని అన్నారు. అంతర్జాతీయంగా ఎవరి ప్రయోజనాలు వారికి ఉంటాయి. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం కారణంగా ఉభయ దేశాలూ నష్టపోయాయి. రష్యాకు తిరుగులేని



సైనిక శక్తి, ఆయుధ సంపద ఉన్నప్పటికీ... పశ్చిమ దేశాలు, ముఖ్యంగా అమెరికా అండతో ఉక్రెయిన్ ఎదురొడ్డి నిలబడగలుగుతోంది. రష్యాతో తలపడటానికి అవసరమైన సహాయం కోసం ఉక్రెయిన్ తమ దేశంలోని సహజ వనరులు, ముఖ్యంగా ఖనిజ సంపదపై హక్కులను అమెరికాకు ధారాదత్తం చేయాల్సి వచ్చింది. మరోవైపు రష్యా కూడా పూర్వం ఉన్నట్టుగా ఆర్థికంగా పటిష్ఠంగా లేదు. ఈ క్రమంలో రూబిన్ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇంటర్నెట్ కనిపెట్టడం నుంచి క్యాన్సర్‌ను నయం చేసేవరకు అన్నింటికీ క్రెడిట్ తీసుకోవడం ట్రంప్‌నకు అలవాటేనని రూబిన్ ఎద్దేవా చేశారు. డొనాల్డ్ ట్రంప్ ప్రతిదానికీ క్రెడిట్ పొందేందుకు ఇష్టపడతారు. మీరు ఆయన్ను అడిగితే.. ప్రపంచ కప్‌ను గెలుచుకున్నానని, ఇంటర్నెట్ కనుగొన్నానని, క్యాన్సర్‌ను నయం చేశానని చెప్పుకుంటారు. భారత్- పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం విషయంలో కూడా ఆయన అదే చేస్తున్నారు. ఈ విషయంలో అమెరికన్లలాగానే భారతీయులు ఆయన మాటలు పట్టించుకోవద్దు' అని రూబిన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా భారత్- పాక్‌ల మధ్య వివాదం తలెత్తినప్పుడల్లా అమెరికా తెరవెనుక మధ్యవర్తిత్వం వహించడానికి ప్రయత్నిస్తోందన్నారు. ఇరుదేశాల మధ్య శాంతి ప్రక్రియలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియోలు పాలుపంచుకున్నారని కొనియాడారు.

# రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన తప్ప ఏమీ లేదు



గుంటూరు,కొంతమంది పోలీస్ అధికారులు చట్టాన్ని అతిక్రమిస్తున్నారు.. వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదు.. నిబంధనలు అతిక్రమించిన పోలీసు అధికారులను ఎవర్ని వదలం.. కచ్చితంగా చట్టం ముందు దోషులుగా నిలబెడతామని మాజీ మంత్రి అంబటి రాంబాబు హెచ్చరించారు.. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి కొద్ది రోజుల్లో సంవత్సరం కావస్తుంది.. వైసీపీ గత 5 ఏళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధి, విశ్వసనీయత, ప్రజల కొనుగోళ్లు అన్ని బాగున్నాయి.. రాష్ట్రం అభివృద్ధి చెందింది.. కూటమి ఏడాది పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రం తిరోగమనం దిశగా అడుగులు వేస్తుందని విమర్శించారు.. వైఎస్ జగన్ ను ఏ విధంగా ఇబ్బంది పెడదాం అనే ధ్యాస తప్ప ప్రభుత్వానికి ఏమీ లేదు.. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన తప్ప ఏమీ లేదు.. ప్రజలు సూపర్ సిక్స్ హామీలు ఎక్కడ అని ప్రశ్నిస్తున్నారని అంబటి అన్నారు.. వైఎస్ జగన్ మొదట బిజినెస్‌లో భాగంగా భారతి సిమెంట్ ను ప్రారంభించారు. లేని పోనీ కారణాలు చూపించి భారతి సిమెంట్ సంస్థ సెక్రెటరీ బాలాజీ గోవిం దప్పను విజయవాడ జైలుకు పంపిస్తున్నారని ఆరోపించారు అంబటి రాంబాబు.. దేశంలో ఎక్కడ లేని విధంగా ఐజీ స్థాయి వ్యక్తిని అరెస్ట్ చేస్తున్నారు. ఈ విధంగా ఇండస్ట్రీ ప్రతినిధులను భయపెడితే ఏ విధంగా ఏపీకి పరిశ్రమలు వస్తాయి.? అని ప్రశ్నించారు.. రౌడీ మాములు ఇవ్వకపోతే పరిశ్రమలకు అనుమతులు ఇవ్వమని కూటమి ప్రజా ప్రతినిధులు తెగేసి చెప్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రజా ప్రతినిధులు బరితెగించి మరి దోచుకుంటు-న్నారు. కప్పం కట్టలేదని పల్నాడు జిల్లాలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రెండు సిమెంట్ కంపెనీలు మూసేయించాడు అని ఫైర్ అయ్యారు.. జాతీయ రహదారి కాంట్రాక్ట్ ల కోసం సీఎం రమేష్ , నారాయణరెడ్డి లాంటి పెద్ద పెద్ద నాయకులు కొట్టుకుంటున్నారు. దౌర్జన్యాలు, దుర్మార్గాలు చేసి, ఏడాది పాలన పూర్తి చేశారు. ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఎందుకు ఓటు- వేశామని బాధ పడుతున్నారు.. గత ఐదేళ్ల వైసీపీనే బాగుంది అని ప్రజలు చెప్పుకుంటు-న్నారని వ్యాఖ్యానించారు.. ఇక, రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధి రెవిన్యూ తగ్గిపోయిందన్న రాంబాబు.. మోసానికి మారుపేరు చంద్రబాబు. అసలు ఒక పథకం అమలు చేయడానికి ఎంత బడ్జెట్ కావాలి, మీరు కేటాయిస్తుంది ఎంత..? అని ప్రశ్నించారు.. ప్రజలు మిమ్మల్ని ఎందుకు నమ్మాలని మాజీ మంత్రి అంబటి రాంబాబు నిలదీశారు..

# తెలుగు రాష్ట్రాల తెరచాటు జల యుద్ధం.. బాబే కదలాలి!

హైదరాబాద్,రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటి సమస్యలు, వివాదాలు కామన్‌గానే ఉన్నాయి. గతంలో రాష్ట్ర విభజన నుంచి ఇప్పటి వరకు కూడా.. ఈ వివాదాలు కొనసాగుతున్నాయి. కానీ.. ఇప్పుడు తార స్థాయికి చేరింది. "ఏపీకి చుక్కనీరు కూడా ఇవ్వొద్దు. తాగడానికి కూడా ఇవ్వడానికి వీల్లేదు" అని తెలంగాణ ప్రభుత్వం తెగేసి చెప్పేసింది. అంతేకాదు.. ఇదే చేయకపోతే.. తాము మరింత దూకుడుగా వ్యవహరిస్తామని కూడా.. కృష్ణారివర్ బోర్డు మేనేజింగ్‌కు తేల్చి చెప్పింది.అయితే.. గతంలో తెలంగాణలో బీఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో ఏపీలో చంద్రబాబు సర్కారు ఉన్నప్పుడు.. సహకారం లోపించింది. దీంతో ఇరు రాష్ట్రాల మధ్య జల వివాదాలు కొనసాగాయి. ఆ తర్వాత.. జగన్ ప్రభుత్వం ఏపీలో కొలువు దీరిన తర్వాత.. కష్టాలు.. నష్టాలు తగ్గుతాయని అందరూ అనుకున్నారు.కానీ, అప్పట్లోనూ కాళేశ్వరంపై జగన్, రాయల సీమ ఎత్తిపోతలపై కేసీఆర్ ప్రభుత్వం వివాదానికి దిగాయి. మొత్తానికి పదేళ్లు గడిచిపోయాయి.ఇక, ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్, ఏపీలో కూటమి ప్రభుత్వం ఉన్నాయి. పైగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు, ఆయన శిష్యుడేనని పిలిపించుకునే రేవంత్‌రెడ్డి తెలంగాణ సీఎంగా ఉన్నారు. వీరిద్దరి మధ్య ఒకసారి చర్చలు కూడా జరిగాయి. స్వయంగా చంద్రబాబు వెళ్లి హైదరాబాద్‌లో మీట్ అయ్యారు. ఆ తర్వాత.. జల వివాదాలను సామరస్య పూర్వకంగా చర్చించుకుని పరిష్కరించుకోవాలని భావించారు. ఈ క్రమంలోనే కమిటీని కూడా ఏర్పాటు చేయాలని అనుకున్నారు.కానీ, ఏడు మాసాలు పూర్తయినా.. దీనిపై ఇప్పటి వరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. పైగా.. ఇప్పుడు మరింత వివాదాలు తెరమీదికి వచ్చాయి. నాగార్జున సాగర్‌లో



నీటిని చుక్క కూడా ఏపీకి ఇచ్చేది లేదని కనీసం తాగునీరు అవసరాలను కూడా తీర్చడానికి వీల్లేదని తెలంగాణ సర్కారు ముక్కుమీద గుద్దినట్టు కేఆర్ ఎంబీ(కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు)ను దాదాపు ఆదేశించినంత పనిచేసింది.ఇదేసమయంలో ఏపీ కూడా.. అసలు తెలంగాణ తన వాటాను పూర్తిగా వాడేసిందని.. తనకు ఇలాంటి మాటలు మాట్లాడే హక్కులేదని.. అవసరమైతే.. సుప్రీంకోర్టుకు వెళ్తామని తేల్చి చెప్పింది. కానీ.. ఇదే జరిగితే.. అటు తెలంగాణ, ఇటు ఏపీ కూడా ఇబ్బందులు పడతాయి. ఈ క్రమంలో ఇప్పటికైనా సీఎం చంద్రబాబు ఒక మెట్టు దిగి.. చర్చలకు వస్తే తప్ప.. సమస్య పరిష్కారం కాదని అంటున్నారు నిపుణులు. మరి ఏం చేస్తారో చూడాలి. పంతానికి పోవడం రెండు రాష్ట్రాలకూ సరికాదని కూడా చెబుతున్నారు.

# వైసీపీ కడప కుస్తీ.. వికెట్లు ఔట్!



అమరావతి,వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ సొంత జిల్లా కడపలో రాజకీయ కుస్తీ జరుగుతోంది. వైసీపీ నాయకులు ఒక్కొక్కరుగా కాదు.. మూకుమ్మడిగా ఆ పార్టీకి రాజీనామాలు చేస్తున్నారు. మరోవైపు కడప మేయర్ పదవి కూడా పార్టీ చేజారిపోయింది. తాజాగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్, మైనారిటీ నాయకురాలు.. రాయచోటికి చెందిన జకియా ఖానుం సైతం పార్టీకి రాజీనామా చేసి బీజేపీ పంచన చేరిపోయారు. ఇక్కడితో అయినా.. కడప కుస్తీ ఆగిందా? అంటే లేదు.తాజాగా కీలకమైన మైదుకూరు నియోజకవర్గంలో మరో పరిణామం చోటు చేసుకుంది. మైదుకూరు మునిసిపల్ చైర్మన్ చంద్ర వైసీపీకి రాజీనామా చేశారు. కడపలో అంటే.. మేయర్ అవినీతి చేశారు. ఆయన కుటుంబానికి నామినేటెడ్ పద్ధతిలో రూ.36 లక్షల కాంట్రాక్టులు ఇచ్చి.. ప్రజలను మోసం చేశారన్న అభియోగాలతో ఆయనను తొలగించారు. దీనికి ఒక రీజన్ ఉంది. కానీ.. మైదుకూరుకు వచ్చే సరికి మాత్రం అధినేత జగన్ ఉదాశీనత.. లోకల్ లీడర్ల నాయకత్వ లోపంతో చంద్ర పార్టీకి దూరమయ్యారు.మైదుకూరులో వైసీపీ స్థానికంగా విజయం దక్కించుకుంది. అయితే.. పనులు చేపట్టే క్రమంలో కొన్ని ఇబ్బందులు వస్తున్నాయని.. వాటిపై జగన్‌తో చర్చించాలని చంద్ర కోరుతున్నారు. కానీ.. స్థానిక నాయకులు ఆయన మాట వినిపించుకోవడం లేదు. ఈ క్రమంలో నేరుగా ఆయన ఒకటి రెండు సార్లు తాడేపల్లికి వచ్చారు.(ఆయన చెప్పిందే). అయితే.. ఇక్కడ కూడా జగన్ దర్శనం కాలేదు. ఇలా వేచి చూసి.. ఇక వేసారి పోయి.. ఏకంగా పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. దీంతో కీలకమైన కడపలో వైసీపీ ఘోర పరాజయాల బాట నుంచి పతనావస్థకు చేరుతోందని అంటున్నారు పరిశీలకులు.

# ఊపందుకున్న బాయ్‌కాట్ తుర్కియే నినాదం.. సెలెబి సంస్థపై కేంద్రం వేటు

న్యూఢిల్లీ,భారత విమానాశ్రయాల్లో కీలక భద్రతా సేవలను అందజేస్తున్న తుర్కియే సంస్థ సెలెబి ఏవియేషన్‌పై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. జాతీయ భద్రత దృష్ట్యా, సెలెబి సంస్థకు ఇచ్చిన సెక్యూరిటీ క్లియరెన్స్‌ను తక్షణమే రద్దు చేస్తూ బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (%దీజూూ%) ఆదేశాలను జారీ చేసింది. పాకిస్థాన్‌కు తుర్కియే మద్దతుగా నిలవడం, ఆపరేషన్ సింధూర్ సమయంలో డ్రోన్లు, క్షిపణులు అందించడం వంటి చర్యలు దేశవ్యాప్తంగా ఆగ్రహానికి కారణం అయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు జమ్మూలో మాట్లాడుతూ.. జాతీయ భద్రతకు సంబంధించిన విషయాల్లో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. ఇది భద్రతాపరమైన అంశం. సంబంధిత ఏజెన్సీలతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మంత్రి వ్యాఖ్యలు రామ్మోహన్ నాయుడు చేసిన కొన్ని గంటల్లోనే సెలెబి సంస్థపై వేటు పడింది.సెలెబి ఏవియేషన్.. భారత్‌లోని పలు విమానాశ్రయాల్లో గ్రౌండ్ హ్యాండ్లింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 'సెలెబి ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ ఇండియా' పేరుతో ఈ సేవలను అందజేస్తుంది. ఢిల్లీ విమానాశ్రయంలో కార్గో సేవలను 'సెలెబి ఢిల్లీ కార్గో టెర్మినల్ మేనేజ్‌మెంట్ ఇండియా' నిర్వహిస్తోంది. విమానాల రాకపోకలు, ప్రయాణికుల భద్రత, కార్గో నిర్వహణ వంటి కీలకమైన పనులను ఈ సంస్థ పర్యవేక్షిస్తుంది. ర్యాంప్ సర్వీసులు, లోడ్ కంట్రోల్, బోర్డింగ్ బ్రిడ్జిల అనుసంధానం, పోస్టల్, గోదాముల నిర్వహణ వంటివి ఈ సంస్థ



బాధ్యతలు.ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్థాన్‌కు తుర్కియే మద్దతుగా నిలవడం, డ్రోన్లు, క్షిపణులు అందించడం దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. 'బాయ్‌కాట్ తుర్కియే' నినాదం ఊపందుకుంది. ట్రావెల్ ఏజెన్సీలు తుర్కియేకు బుకింగ్‌లు నిలిపివేశాయి. పలు విశ్వవిద్యాలయాలు ఆ దేశంతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకున్నాయి. తుర్కియే నుంచి దిగుమతి అయ్యే వస్తువులను నిషేధించాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.ఈ నిర్ణయం భారత్-తుర్కియే సంబంధాలపై ప్రభావం చూపనుంది. భద్రతా పరమైన విషయాల్లో భారత్ ఎంత కఠినంగా ఉంటుందో ఈ చర్యలు స్పష్టం చేస్తున్నాయి.

# వీరయ్య చౌదరి హత్య కేసు..ఓ గుణపాఠం!



ఒంగోలు : ఒంగోలు టీడీపీ నాయకుడు వీరయ్య చౌదరి హత్య కేసు విచారణపై బాధితుల్లో అనుమానాలున్నాయి. అసలు నిందితుల్ని తప్పించి లేదా కేసు సీరియస్‌నెస్‌ను తగ్గించి, విచారణను మమ అనిపిస్తారనే అనుమానం వీరయ్య చౌదరి కుటుంబ సభ్యుల్లోనూ, వాళ్ల అభిమానుల్లోనూ నెలకుంది. అందుకే మంత్రి నారా లోకేశ్ అమ్మనబ్రోలుకు వెళ్లినట్టు హత్యకేసుపై గట్టిగా మాట్లాడాలని పట్టుబట్టినప్పటికీ, వారి కోరిక నెరవేరలేదనే వాదన వినిపిస్తోంది.రాజకీయానికి మానవత్వం వుండదంటారు. కేవలం అవసరాలు మాత్రమే రాజకీయాన్ని ముందుకు నడిపిస్తాయి. రాజకీయాల్లో ఎంతటి బలవంతులైన బతికి వుంటేనే విలువ. లేని వాళ్ల కోసం, ఉన్నోళ్లను పోగొట్టుకునే పరిస్థితి వుండదు. ఇది ఒక్క వీరయ్య చౌదరి కేసుకే పరిమితం కాదు. ఎవరికైనా వర్తిస్తుంది. వీరయ్య చౌదరి గత నెల 22న హత్యకు గురయ్యారు. కేసు విచారణలో భాగంగా నిందితులెవరో విచారణాధికారులకు తెలిసిపోయింది.సొంత పార్టీలోనే ఆధిపత్య కారణంగా వీరయ్య చౌదరిని హత్య చేశారని స్పష్టమైంది. తన పార్టీలోని ప్రత్యర్థుల ఆర్థిక మూలాల్ని ధ్వంసం చేయాలని వీరయ్య చౌదరి ఎక్కడికక్కడ అడ్డుపడ్డాడని, అందుకే అంతమొందించారనే విచారణాధికారుల నివేదిక ప్రభుత్వ పెద్దలకు చేరింది. మరోవైపు వీరయ్య చౌదరి స్థానికంగా బలమైన నాయకుడు కాదని, పెద్దల అండదండలతో రాష్ట్ర నాయకుడిగా అందరి దృష్టిని ఆకర్షించినట్టు తెలిసిపోయింది.నిజానికి అమ్మనబ్రోలులో వీరయ్య చౌదరి ప్రత్యర్థులే బలమైన వాళ్లని ప్రభుత్వ పెద్దలకు సమాచారం అందింది. దీంతో కేసు విచారణ నెమ్మదించిందని, అలాగే కీలక నిందితులను పట్టుకోవడంలో ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారనే అనుమానాలు వీరయ్య కుటుంబ సభ్యుల్లో మొలకెత్తాయి. వీరయ్య కుటుంబ సభ్యుల పరామర్శకు లోకేశ్ వెళ్లినప్పుడు కూడా తమ ఆందోళనల్ని, భయాల్ని ఆయన ముందు పెట్టాలని అనుకున్నారు. లోకేశ్‌కు అన్నీ తెలిసే, తాను చేయదలుచుకున్నది చేసి వచ్చారని అంటున్నారు. అధికారం , పెద్దల అండదండలున్నాయని విరవీగితే, ఏమవుతుందో వీరయ్య హత్య ఉదంతం గొప్ప గుణపాఠం.

## చెరువులో దూకి ఎయిమ్స్ విద్యార్థి ఆత్మహత్య

యాదాద్రి భువనగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ పెద్దచెరువులో దూకి ఎయిమ్స్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎయిమ్స్‌లో అబిజిత్ జాయ్ అనే విద్యార్థి ఎంబిబిఎస్ నాలుగో సంవత్సరం చదువుతున్నాడు. గురువారం ఉదయం అభిజిత్ చెరువుతో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు మృతదేహాన్ని చెరువులోని నుంచి బయటకు తీశారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com